## అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే సండ్ర



(ఖమ్మం-కెరటం న్యూస్) :

రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయిలో పరశీలించారు. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీకి మంజూరైన 10 కోట్ల మిగతా 2లో..

keratam.in www.digital.keratam.in
# కెరటం
డిజిటల్ విప్లవం
శుక్రవారం 10, మార్చి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



### ఆదాయ వనరులు పెంచేలా
## చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్
- 2023-24 ఏడాదికి రూ.77.20 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం..

(ఖమ్మం-కెరటం న్యూస్) :

పురపాలక సంఘం ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టి మున్సిపాలిటీలో ప్రత్యేక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సత్తుపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్యక్షతన గురువారం జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని 2023-24 ఆర్ధిక సంవత్సరపు బడ్జెట్ రూ.77కోట్ల 20 లక్షలతో రూపొందించిన అంచనాలు ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయో ఆర్థిక సంవత్సరంలో ఇంకా నిధులను సమకూర్చుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. గత సంవత్సరం నూతనంగా నిర్మించుకున్న మున్సిపల్ భవనంలో గత మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి రావడం జరిగిందని, ఇప్పుడు కూడా మున్సిపల్ భవనము నిర్వహణ చాలా చక్కగ నిర్వహించుకోవడం పట్ల మిగతా 2లో..

### ఉద్యోగులతో ప్రభుత్వానికి
# పేగుబంధం

- టీఎన్జీఓస్ ఫంక్షన్ హాల్‌కు రు.25 లక్షలు
- అప్జల్ హసన్ నాయకత్వంలో ప్రభుత్వ ఉద్యోగుల్లో ఐక్యత
- టీఎన్జీఓస్ బహుమతుల ప్రదానోత్సవంలో మంత్రి పువ్వాడ



(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

ప్రభుత్వ ఉద్యోగులతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి మధ్య ఉన్నది పేగు బంధం అనీ, టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులంతా ఐక్యతతో పని చేస్తున్నారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు అప్జల్ హాసన్ అధ్యక్షతన అట్టహాసంగా టీఎన్జీవోస్ యూనియన్ నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, టీఎన్‌జీఓ కేంద్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, రాయకంటి ప్రతాప్, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ మిగతా 2లో..

### స్వప్న, సునిత మధ్యలో
# సత్తిబాబు

### అవును ఆయనకిద్దరు..

- ఒకే వేదికపై ఇద్దరిని వివాహమాడిన వరుడు
- శుభలేఖ, పెండ్లి తంతు వైరల్..
- భద్రాద్రి జిల్లా చర్ల మండలో వివాహం





(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

స్వప్న, సునిత మధ్యలో సత్తిబాబేంటనేగా మీ అనుమానం.. మిరు చదివింది నిజమే.. ఆయనకిద్దరు.. మళ్లీ ఇదే ట్విస్ట్ అనుకుంటున్నారా.. ఇదీ నిజమే.. ఇద్దరు మగువలు తాము మనసారా ప్రేమించిన ఒకే యువకున్ని ఒకే పెండ్లి మండపంలో పురోహితుడు వేద మంత్రాలు వల్లిస్తుండగా, ఇద్దరికీ ఒకేసారి తాళి కట్టి, ఇద్దరు పెండ్లికూతుళ్ల చిటికిన వేలు పట్టుకుని అగ్ని సక్షిగా ఎడు అడుగులు వేశారు.. ఆ తరువాత.. పెండ్లి తంతులో సిగ్గులమొగ్గైన అ ఇద్దరు యువతుల మధ్య కూర్చుని ఆ ముగ్గురు దంపతులు మిగతా 2లో..

## ఉద్యోగులతో ప్రభుత్వానికి

# పేగుబంధం

(మొదటిపేజీ తరువాయి..)

తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ క్రీడా సాంస్కృతిక ఉత్సవాల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మా మిళ్ళ రాజేందర్, రాయకంటి ప్రతాప్ బహుమతులను అందజేశారు. తొలుత టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్ అధ్యక్షతన ఖమ్మం లోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హల్ లో బుధవారం సాయంత్రం టీఎన్జీవోస్ యూనియన్ 2023 నూతన డైరీ, క్యాలెండర్ అవిష్కరణలతో పాటుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మూడురోజులపాటు మహిళా ఉద్యోగులకు నిర్వహించిన సాంస్కృతిక, ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమంను నిర్వహించారు.

నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, టీఎన్జీవోస్ కేంద్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, రాయకంటి ప్రతాప్, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ, సూడా ఛైర్మెన్ బచ్చు విజయ్ కుమార్ చేతుల మీదుగా అట్టహాసంగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అదేవిధంగా ఆటలపోటీలలో గెలుపొందిన రెండువందల మంది విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. తొలుత కార్యక్రమం ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి, ఇ. స్వప్న తోటి మహిళా ఉద్యోగులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ టీఎన్జీవోస్ యూనియన్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ టీఎన్జీవోస్ ఫంక్షన్ హల్ మరమ్మతుల కు గాను తన నిధుల నుంచి రూ.25 లక్షలు కేటాయిస్తానని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు కీలక పాత్ర వహించారని అన్నారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రం లోనూ ఉద్యోగులకు ఇవ్వని జీతాలు, మన రాష్ట్రం లో ఎక్కువ జీతాలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ లో కూడా ఉద్యోగుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠ వేయనున్నట్లు చెప్పారు. టీఎన్జీవోస్ యూనియన్ బలోపేతానికి, ఉద్యోగుల సమస్యల సాధన కొరకు కృషి చేస్తున్న జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ అభినందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ సంఘానికి పూర్వ వైభవం తెచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళ ఉద్యోగులకు వారికి సహకరించిన ఉద్యోగ సోదరులందరికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేసిన మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గానికి ,ఉద్యోగ సోదరిమణులకు కృతజ్ఞతలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, గౌరవ అధ్యక్షులు ఖాజామియా, రెవెన్యూ అధ్యక్ష, కార్యదర్శులు టి.సునీల్ రెడ్డి,దొడ్డ పుల్లయ్య, పంచాయతీరాజ్ సంఘం అధ్యక్షులు రాజేష్, డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హకీం, నాల్గవ తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు, టీఎన్జీవోస్ మాజీ జిల్లా అధ్యక్షులు కూరపాటి రంగరాజు, టీఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీర నారాయణ,స్టేట్ అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, ట్రెజరర్ బాగం పవన్ కుమార్, టౌన్ అధ్యక్ష,కార్యదర్శులు షేక్.నాగుల్ మీరా,కట్ట నవీన్,ఎండి.మజీద్,టౌన్ వైస్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాసరావు, జిల్లా మరియు టౌన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీస్ బుద్దా రామకృష్ణ, ఆర్.ఎన్.ప్రసాద్,మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి, ఇ. స్వప్న, రఘునాధపాలెం ఫోరమ్ యూనిట్ ప్రెసిడెంట్,సాయి శిరణ్మయి, మల్లీశ్వరి, విజయ, ఫోరమ్స్ అధ్యక్ష,కార్యదర్శులు మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రమేష్ బాబు,ఐ. వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండీ. వలి, ట్రెజరర్ జి.పురుషోత్తంరెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు జి.ఎస్.ప్రసాదరావు,బి.నగేష్,మున్సిపల్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు పి.లోకేష్, విజయ్ కె.శ్రీనివాస్, జి.శ్రీనివాస్, ల్యాండ్ రికార్డ్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.లక్ష్మణ్,మురళి మోహన్, ఉమెన్ డేవేలప్మెంట్ మరియు చైల్డ్ వెల్ఫేయిర్ అధ్యక్ష,కార్యదర్శులు కె.రవి, బి.శివ రామ కృష్ణ,ట్రెజరర్ టి.ప్రభావతి,మార్కెట్ కమిటీ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు తాడేపల్లి కిరణ్ కుమార్, ఇ. నరేష్ కుమార్, ట్రెజరర్ ఎండీ. హిమయత్ హుస్సేన్, కోపరేటివ్ ఫోరమ్ అధ్యక్షురాలు కె.శ్రీదేవి,వేటర్నిటీ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు ఆర్.ఎస్.జీవన్ బాబు, డి.వి.సత్యనారాయణ, హాస్టల్ వెల్ఫేయిర్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రుక్మరావు, ఎన్.నాగేశ్వరరావు, అగ్రికల్చరల్ ఫోరమ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ. చంద్రశేఖర్, ఏ.బంగారయ్య ,ఆడిట్ ఫోరమ్ నుంచి జనరల్ సెక్రెటరీ పబ్బరాజు జ్వాల నరసింహారావు, ఏఎన్ ఎమ్స్, పిహెచ్ ఎన్ఎస్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు డి.గీత, యం.విజయ, వైద్య విధాన పరిషత్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు పిరంగి శ్రీనివాసరావు,ఎస్. డి.హాబీబ్, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు యం.వెంకట్, సిహెచ్.నాగేశ్వరరావు, ఎంప్లాయిూమెంట్, ట్రైనింగ్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు టి.వెంకటేశ్వర్లు, కె.స్వరూప, గ్రంథాలయ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.వి.ఎస్.ఎల్.ఎన్.రాజు,ఎండీ. ఇమామ్,కాలేజ్ ఎడ్యుకేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు గులాం అఫ్జల్,ఎ. నరేష్, ఫారెస్ట్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు కె.చంద్రశేఖర్ రావు,కె.అనిల్ కుమార్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వప్న, సునిత మధ్యలో

# సత్తిబాబు

(మొదటిపేజీ తరువాయి..)

తలంబ్రాలు పోసుకున్నారు. అ వెంటనే ఇద్దరి మధ్యలో నిలబడి అరుంధతి నక్షత్రాన్ని కూడా చూపెట్టాడు... యావత్ రాష్ట్రంలో ఆసక్తి కలిగించిన ఈ వివాహానికి సంబంధించి కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...

మనదేశంలో రెండు పెళ్లిళ్లు చట్ట విరుద్ధం. కొందరి విషయంలో ఇది కేవలం చట్టాలకే పరిమితం. చాలామంది సెలబ్రిటీలే కాదు, సామాన్యులు సైతం ఇద్దరు భార్యలతో ఎంచక్కా కాపురాలు చేసుకుంటున్నారు. ఇద్దరు భర్తలతో కాపురం చేసే భార్యలు చాలా చాలా అరుదు. భార్యాలిద్దరి మధ్య సమరస్యం, సఖ్యత, సహనం ఉంటే మగానుభావులు ఏ సమస్యా లేకుండా జీవితరథ చక్రాలను దొర్లిస్తుంటారు. అయితే ఎవరో ఒకరు తిరగబడితే మాత్రం శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లక తప్పదు. ఇక్కడ ఒకడి జీవితాన్ని ఎంతమంది పంచుకుంటున్నారన్నాది ముఖ్యం కాదు, ఎంత సఖ్యంగా ఉంటున్నారన్నదే ముఖ్యం. దీని వల్ల ఒక్కోసారి చాలా ఘోరాలు, నేరాలు జరిగే అవకాశం కూడా ఉంటుంది. విషయంలోకి వస్తే ఓ పురుష పుంగవుడు ఒకే ముహూర్తంలో ఇద్దరు యువతులను ఎంచక్కా పెళ్లాడారు. అదీ ఇద్దరు యువతులను ఎంచక్కా పెళ్లాడారు. అదీ అందరి సమక్షంలో, సన్నాయి మేళం, వేద మంత్రోచ్చారణ మధ్య తాళికట్టేశాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఎర్రబోరు గ్రామంలో ఈ సంఘటన జరిగింది. పైగా ఇది ఆ వధువులు, వరుడి తెగ సంప్రదాయం కూడా కావడంతో పెద్దలు కూడా గుండెబరువు చేసుకుని పెద్ద మనసుతో ఆశీర్వదించారు. డిగ్రీ డ్రాపౌట్ అయిన సత్తిబాబు అనే యువకుడు ఇద్దరు యువతుల్ని ప్రేమించాడు. వాళ్లు కూడా అతణ్ని ప్రేమించారు. వాళ్ల ఆచారం ప్రకారం పెళ్లికి ముందు సహజీవనం తప్పు కాదు. కొన్నాళ్లు కలసి జీవించాక ఇష్టమైతే పెళ్లాడతారు. పిల్లలు పుట్టినా సమస్య ఉండదు.

### ఇంటర్‌లోనే ఇద్దరికీ మనసిచ్చాడు...

సత్తిబాబు ఇంటర్లో ఉన్నప్పుడు సహ విద్యార్థిని స్వప్నకుమారిని ప్రేమించాడు. అదే సమయంలో మరదలు సునీతకు కూడా మనసిచ్చాడు. మూడేళ్లుగా ఇద్దరితో కలసి ఉంటున్నారు. స్వప్నకుమారికి ఒక కూతురు, సునీతకు ఒక కొడుకు పుట్టాడు. భార్యలిద్దరూ ఇప్పుడు మళ్లీ గర్భిణులు. అయితే యువతుల తల్లిదండ్రులు రంగంలోకి దూకారు. ఇలా ఎన్నాళ్లు పెళ్లి చేసుకోకుండా వుంటారని నిలదీశారు. దీంతో సత్తిబాబు అసలు విషయం చెప్పి ఇద్దర్నీ పెళ్లాడతానన్నారు. పెద్దలు తల పట్టుకన్నారు. సహజీవనం తప్పుకాకపోయినా ఇద్దర్నీకట్టుకోవడం సరికాదని, పిల్ల సంతను ఎలా పోషిస్తావని మందలిచ్చారు. అయినా సత్తిబాబు వెనక్కి తగ్గలేదు. స్వప్న, సునీత కూడా రాజీకి వచ్చారు. దీంతో చేసేదేమీ లేక ముగ్గురికి ఒకే సుముహూర్తంలో పెళ్లి చేశారు. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా వైరల్ కావడంతో ఎమైనా చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని అనుమానించి వాస్తవ ముహూర్తానికి ఒక పూట ముందే బుధవారం రాత్రే ముడు కుటుంబాలకు చెందిన పెండ్లి పెద్దలు వివాహతంతును పూర్తి చేశారు.

### రాష్ట్ర స్థాయిలో శుభలేఖ వైరల్...

ఒకే కుటుంబానికి చెందని ఓ ఇద్దరు యువతులు ఒకే వ్యక్తిని వివాహం చేసుకుంటున్నట్లు తెలుపుతున్న ఈ వివాహ ఆహ్వాన పత్రిక భద్రాచలం డివిజన్లో సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర స్థాయిలో హల్చల్ చేసింది. గురువారం (ఈరోజు మార్చి 9న) ఉదయం గం.7.00లకు సత్తిబాబుకు, స్వప్న కుమారి, సునీతలతో వివాహం జరిపించేందుకు ఒక వరుడు, ఇద్దరు వధువుల తల్లిదండ్రులు. అంగీకారాలతో వివాహం చేయడానికి నిశ్చయించారు. ఇదిలా ఉండగా ఈ వార్త సోషల్ మీడియా వేదికగా సంచలనంగా మారింది. ముహూర్తం సమయంలో వరుడు ముందు ఎవరికి తాళి కడతారనేదానిపై చర్చ కొనసాగింది. ఈ వివాహం చూసేందుకు ఆహ్వానం లేనప్పటికీ వెళ్ళేందుకు అనేక మంది సిద్ధమయ్యారు. సత్తిబాబు, స్వప్నకుమారి, సునీతలు ముగ్గురూ ఇంటర్ ఆపై చదువులు చదివి ఉండటం గమనార్హం. ఏదిఏమైనప్పటికీ సత్తిబాబు ఒక కొత్త ట్రెండు తెరలేపారనడంలో ఎటువంటి సందేహం లేదని ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

## ఆదాయ వనరులు పెంచేలా చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులను కలెక్టర్ అభినందించారు. ఇంతకు ముందు శానిటేషన్ వర్కర్ల వేతనాలు తక్కువగా ఉండేవని 15 వేలకు పెంచడం జరిగిందని, శానిటరీ వర్కర్లు మంచిగా పనిచేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలకు మంచి వాతావరణం అందించినట్లయితే పాలక వర్గానికి మంచి పేరు వస్తుందని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి కనీస వేతనం పెంచడం జరిగిందని, ప్రతి నెలా వేతనాలు ఇచ్చేందుకు మున్సిపల్ నిదులను నుండి మొదటగా వేతనాల చెల్లింపులు చేసేందుకు ప్రాధన్యత ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో 60 కోట్లను కేటాయించడం జరిగిందని, ఈ సంవత్సరంలో అభివద్ధి పనులను చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. సంవత్సరంలో సత్తుపల్లి పట్టణం రూపురేఖలు మారిపోతాయన్నారు. బడ్జెట్ కేటాయింపులో 10 శాతం తప్పనిసరిగా గ్రీనరీ కొరకు వినియోగించాలని, గృహా, వాణిజ్య సముదాయాలన్నింటిని గుర్తించి పన్నుల వసూళ్ళను పకడ్బందీగా నిర్వహించి ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని, భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, పట్టణ ప్రజల అవసరాలకనుగుణంగా పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ సత్తుపల్లి పురపాలక సంఘం చేపట్టిన ప్రత్యేక ప్రణాళికతో పట్టణం అభివృద్ధి చెందిందన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీకి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చొరవతో ఎక్కువ నిధులు సమకూర్చుకొని పట్టణాన్ని అభివృద్ధిపరచుకోవడం జరిగిందన్నారు. వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను నిర్మాణం చేసుకోవడం జరుగుతుందన్నారు. సత్తుపల్లి పట్టణంలో అర్బన్ పార్కును కూడా ఏర్పాటు చేసుకొని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలో ఉన్న వెశ్యకాంతంల చెరువును ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే సండ్ర

(మొదటిపేజీ తరువాయి..)

రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాల ప్రతిపాదనలను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. తల్లాడ మండల కేంద్రంలో వెజ్ అండ్ నాన్%--%వెజ్ మార్కెట్ ఏర్పాటు, ఇండోర్ స్టేడియం, గ్రంధాలయం, సులబ్ కాంప్లెక్స్, టాంక్ బండ్ నిర్మాణము, వాలి బాల్ కోర్టు, వ్యాయామ శాల ఏర్పాటు చేయాల్సి ఉందని శాసనసభ్యులు కలెక్టర్‌కు తెలియజేశారు. అట్టి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సత్వరమే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం తల్లాడలో మరమ్మత్తులు జరుగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ భవనాల పనుల పురోగతిని వారు పరిశీలించారు పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట డి.సి.ఎమ్.ఎస్. చైర్మన్ రాయల శేషగిరిరావు, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రమౌళీశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి రవీందర్, తహసీల్దార్ శ్రీలత, ఎమ్.పి.పి. దొడ్డ శ్రీనివాసరావు, జడ్.పి.టి.సి. ప్రమీల, డాక్టర్ రత్న మనోహర్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విస్తృత సమావేశం

## ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పి సి సి సభ్యుల, బ్లాక్/మండల/పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్షా సమావేశం లో మరియు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సమావేశానికి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన జరిగిన మండల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులతో జరిగిన సమావేశా నికి మరియు బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన జరిగిన మండల అధ్యక్షుల, కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశానుసారం, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు పిలుపు మేరకు రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో పాదయాత్ర విజయవంతం అయినది. జోడో యాత్రకు సంఘీభావంగా జరుగుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ను రెండు(2)నెలల పాటు ప్రతి గడపకు వెళ్లి రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రతి ఒక్కరికి వివరిస్తూ రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత తీయిసుకొనే నిర్ణయాలను వివరిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమాన్ని విరివిగా చేయాలని, ఇప్పటివరకు అన్ని మండలాలలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ఎన్ని గ్రామాలలో జరిగింది మండల కాంగ్రెస్ అధ్యక్షుల ద్వారా తెలిసికొని జరగని మిగతా గ్రామాలలో విరివిగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్ రాయల నాగేశ్వరారావు, పుచ్చకాయల వీరభద్రం, బైరెడ్డి మనోహర్ రెడ్డి, శీలం ప్రతాప్ రెడ్డి,మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కిసాన్ కాంగ్రెస్, ఓబీసీ, యస్ సి సెల్ మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు సర్పంచ్ రాయల మృతదేహానికి నివాళులు అర్పించిన తాతా మధుసూదన్



**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**

పిండిప్రోలు గ్రామం. సిపిఐ ఎంఎల్ ప్రజాపంద నాయకులు మరియు పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల. నాగేశ్వరావు గారి మృతదేహాని వారి నివాసం నందు సందర్శించి, ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్సీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తపరిచారు.

# 11న ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టెన్త్ టాలెంట్ టెస్ట్

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి పట్టణ స్థాయిలో నిర్వహించినటువంటి పదో తరగతి టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయిలో సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులకు ఈ నెల 11వ తారీఖున మధ్యాహ్నం రెండు గంటలకు మంచి కంటి హాల్లో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ఉంటుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. మండల పట్టణ స్థాయిలో జరిగినటువంటి పరీక్షలో అత్యధికంగా ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను సెలెక్ట్ చేసి జిల్లా స్థాయి పరీక్షను పెడుతున్నామని వ్యక్తం చేశారు .జిల్లా స్థాయిలో నిర్వహించేటువంటి పరీక్ష కూడా సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులు సమయానికి హాజరై టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయవలసింది ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ నాయకులు షరీఫా, వీరేందర్, ఉపేందర్, సునీల్, శ్రావ్య ,సమీరా తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఉచిత విద్య, ఉచిత మెరుగైన వైద్యం అందించటమే ఆర్పిఐ పార్టీ లక్ష్యం

## నకిరికంటి సంజీవరావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పేద ప్రజలకు ఉచిత విద్య, ఉచిత మెరుగైన వైద్యం అందించడమే ఆర్పిఐ (ఆధావలే) లక్ష్యమని స్థానిక ఖమ్మం జిల్లాలోని ముస్తఫానగర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్పిఐ (ఆధావలే) పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవరావు పాల్గొని మాట్లాడారు. ఇటీవల ఆర్పిఐ (ఆధావలే)పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నన్ను నియమించడానికి కృషి చేసిన ఆర్పిఐ (ఆధావలే)పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేంద్రమంత్రి మరియు న్యాయ సారాధికత శాఖ మాత్యులు శ్రీ రాందాస్ అధావలే గారికి , ఆర్పిఐ (ఆధావలే) పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ గారికి, ఆర్పిఐ (ఆధావలే)పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి బాబురావు గారికి, ఆర్పిఐ (ఆధావలే) పార్టీ తెలంగాణ అధ్యక్షురాలు సరిగోముల స్నేహలత గారికి, సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు,పేదలకు కూడు, గూడు,గుడ్డ అందించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు ఆర్పిఐ (ఆధావలే)పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేంద్రమంత్రి మరియు న్యాయ సారాధికారత శాఖ మాత్యులు శ్రీ రాందాస్ అధవలె గారి నాయకత్వంలోనే పేదలకు కూడు, గూడు,గుడ్డ అందించగలమని, రానున్న ఎన్నికల్లో నాగాలాండ్ లాగానే తెలంగాణ వ్యాప్తంగా మెజార్టీ స్థానాలను కైవసం చేసుకొని తెలంగాణ ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తామని ఆయన తెలియజేశారు. నిరుద్యోగులకు ఐటి క్యారిడాలను ఏర్పాటుచేసి వారికి పరిశ్రమకు అవసరమైన స్థలం మరియు మరియు పరిశ్రమ స్థాపనకు సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణ సదుపాయాన్ని కల్పించాలి 1956 సంవత్సరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన ఆర్పిఐ (ఆధావలే) పార్టీ ప్రజలందరి ఆయన గుర్తు చేశారు.

# 12న పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం

## కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆశిష్ సప్రే



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం వారి సహకారం తో మెడికవర్ హాస్పిటల్స్ హైదరాబాదు నుండి వైద్యనిపుణులు మన ఖమ్మం లో ఈనెల 12 ఆదివారం మయూరి సెంటర్ ఐ.యామ్.ఏ హాల్లో పుట్టిన పిల్లల నుండి 18 సం?ల వయస్సు గల పిల్లల వరకు ఉచిత గుండె వైద్యశిబిరాని నిర్వహిస్తున్నామని కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పిడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆశిష్ సప్రే ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ వైద్య శిబిరం ఉ. 10:00 గం?ల నుండి మ. 2:00 గం?ల వరకు ఉంటుంది కాబట్టి అపాయింట్మెంట్ కొరకు ఈ క్రింది నెంబర్ ( 040 – 68334455 ) సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు . పిల్లల్లో పెదవులు మరియు గోర్లు నీలం రంగులో మారటం , శ్వాస తీసుకోవడం ఇబ్బంది లేదా శ్వాసతీసుకోకపోవడం / అలసట , పునరావృత శాసకోశ ఫిర్యాదులు , పాలు తాగేటప్పుడు చెమట పట్టడం , అసాధారణ గుండె కొట్టుకోవడం , నవజాత శిశువులలో గుండె సమస్యలు , తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు , గుండె దడ , ఛాతి నొప్పి , మైకంగా ఉండటం , కాళ్ళలో వాపు , ఇంతక ముందు ఏమైన గుండె సమస్యలు మరియు పైన పేర్కొన్న లక్షణాలు ఉన్న పిల్లలకు ఈ ఉచిత వైద్య శిబిరం మంచి అవకాశం కావున పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పీడిత ప్రజల ఆశాజ్యోతి రాయల



**సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిపోటు రంగారావు**



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ప్రజానాయకుడు అలుపెరగకుండా ప్రజా ఉద్యమాల్లో నిలిచినవాడు, నిర్బంధాలు, టాడా కేసులను,దాడులను లెక్కచేయని ధీ రవంతుడు, నమ్మినని రాజకీయ విశ్వాసాల వెనుక దృఢ చిత్తంతో నిలిచిన వాడు, నిస్వార్థ జీవి, ఇంటిప్రోలు గ్రామానికి నాలుగు సార్లు సర్పంచిగా ఒకసారి ఎంపీటీసీగా గెలిచే ప్రజలకు సేవ చేసినవాడు, గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేసిన వాడు రాయల నాగేశ్వరరావు అని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు కొనియాడారు. గురువారం పిండిప్రోలు లో రాయల వెంకటనారాయణ భవనంలో పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరరావుసంతాప సభను గురువారం నిర్వహించారు.రాయల నాగేశ్వరరావు బుధవారం గుండెపోటుతో అకాల మృతి చెందారు. గురువారంఆయన అంత్యక్రియలు సందర్భంగా నిర్వహించిన సంతాప సభలో పార్టీ మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. హాజరైన ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సంతాప సభ ముఖ్య వక్తగా హాజరైన పోటు రంగారావు ప్రసంగిస్తూ, రాయల నాగేశ్వరరావు పెదనాన్న రాయల వెంకట నారాయణ, తండ్రి గోపాలకృష్ణయ్య లు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, ఈ ప్రాంత ప్రజా నాయకులు కమ్యూనిస్టు యోధులు, గిరిల దళాలను కలిసి నడిచినవారుఅని ఆయన అన్నారు. వీరి ప్రభావం వీరి కుటుంబంమీద,గ్రామం మీద, గ్రామాల మీద ఉన్నదని ఆయన అన్నారు.వీరిరెండవ అన్న ఆయన సుభాష్ చంద్రబోస్ రవన్న 1967 నుండి ప్రభావంతో విప్లవద్యమ ప్రవాహములు కలిసి పోయినాడనీ, ఆయన ప్రభావం వీరి కుటుంబంలో పెద్దవాడు రాయలప్పయ్య రాయల నాగేశ్వరరావు మీద, చంద్రశేఖర్ మీద ఉన్నదని అన్నారు. ఆ ప్రభావంతో వీరంతా ఆ రాజకీయ పార్టీని ఎంచుకున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికయి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశాడని, హైస్కూలు, జూనియర్ కళాశాల నిర్మాణానికి కృషి చేశాడని, గ్రామపంచాయతీ, సంత నిర్మాణం, కాంప్లెక్స్ నిర్మాణానికి, మంచినీటికీ పిండిప్రోలు ఊర చెరువు నుండి తెట్టెలపాడు చెరువు నుంచి పైప్ లైన్ కోసం కృషి చేశారని అన్నారు. ఈ అభివృద్ధిని చూసిన జపాన్ బృందం 1996లో పర్యటించి ఎంతో స్లాగించారని అన్నారు. నాగేశ్వరరావు పార్టీ నాయకుడిగా ఎదిగిన క్రమంలో పోలీసులు ఎన్నో కేసులు పెట్టారనీ స్టేషన్లలో చిత్రహింసలు పెట్టారనీ, తాళ్లచెరువు కేశవపురం గ్రామస్తులతో కలిపి టాటా కేసులు జైల్లో బంధించారని నిన్ను నిర్బంధాలు ఎదురైనా చెల్లించకుండా పార్టీ కోసం ధ్రు డంగా నిలబడ్డారని,పార్టీనీ నిలబెట్టారని ఆయన అన్నారు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు రాయల రమ ప్రసంగిస్తూ, 4 పర్యాయాలు గ్రామ సర్పంచిగా పని చేశారన్నారు . ఒకసారి ఎంపీటీసీగా ఎన్నికయ్యారనీ,1973 నుండి పార్టీ కార్యకర్తగా పని చేస్తూ ప్రజా మన్న నలు పొందిన నాయకుడుగా ఎదిగాడన్నారు . నిత్యం ప్రజలతో కలిసి మెలిసి ఉండేనాయకులనీ,ప్రజా నాయకుడనీ, కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు గారు పిండిప్రోలు రాయల గోపాలకృష్ణయ్య గార్ల మూడవ కుమారుడనీ, వీరి కుటుంబంలోని రాయల వెంకట నారాయణ,వీరి తండ్రి రాయల గోపాలకృష్ణయ్య తెలంగాణ సాయుధ రైతాంగపోరాట యోధులన్నారు.పిం డిప్రోలు ప్రాంత ఉద్యమ విస్తరణకు ఇతోదికంగా కృషి చేసిన వారనన్నారు . రవన్న ట్రస్ట్ జిల్లా చైర్మన్ గుర్రం అచ్చయ్య ప్రసంగిస్తూ,ప్రజాగెరిల్ల దళాలలో పన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)స్ఫూర్తితో కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు తన హెచ్ ఎస్ సి చదువు తర్వాత విప్లవ రాజకీయాల వైపు ఆకర్శితుడై గ్రామాన్ని పరిసర గ్రామాలను పార్టీ వెనుక నిలపెట్టడంలో అచంచల కృషి చేశాడన్నారు . ఈ సంతాప సభలో ఎమ్మెల్సీ తాతా మధు,ఇల్లందు మాజీ ఎం ఎల్ ఏ గుమ్మడి నరసయ్య,ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు,ఇఫ్టూ జాతీయ నాయకులు పీ ప్రసాద్, న్యూ డెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు టీ సుధాకర్, న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, రవన్న మెమోరియల్ ట్రస్ట్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, పుసులూరి నరేందర్, సిపిఐ జిల్లా నాయకులు అడపా రామకోటయ్య, సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్, దొండేటి ఆనందరావు,ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, జిల్లా నాయకులు ఆర్ శివలింగం, సీ వై పుల్లయ్య, బందెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు, జి రామయ్య, ఆవుల అశోక్, పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి,టీ ఝాన్సీ,కుర్రా వెంకన్న, రెంటాల యాదగిరి, మారుతీ మల్లయ్య, పగిడికత్తుల రామదాసు, పోటు నాగేశ్వరరావు, పోటు జోగారావు, చాపల సత్యనారాయణ, పూసులూరి పుల్లయ్య, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కూసు అప్పారావు,పస్లాది వెంకన్న గోకినేపల్లి సరోజిని,దొడ్డా వెంకన్న పులుగుజ్జు వెంకటస్వామి,ఆరెంపల వెంకన్న, రాయిండ్ల చిరంజీవి, కలపాల జయమ్మ, పోలేపొంగు ఉప్పలయ్య, బానోత్ శంకర్, గొడుగు విజయ్, తదితరులు పాల్గొన్నారు. భౌతికకాయానికి హాజరైన ప్రముఖులు పుష్ప కుచ్చాల నుంచి శ్రద్ధాంజలి ఘటించారు గ్రామ ప్రజలు వేలాది మంది హాజరై కన్నీరు మున్నీరై విలపించారు. బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు హాజరై నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులుకుమారుడు రాజా, శ్రీధర్, మల్లిక్ గ్రామంలో నాగేశ్వరరావు భౌతికాయాన్ని ట్రాక్టర్ పైన ఊరేగింపుగా చేసి ఘనంగా నివాళు లర్పించారు. జోహార్లు చెప్పారు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు పాటలు డప్పు డ్యాన్స్, మహిళలుపాటలు పాడుతూ ముత్యాలు చేస్తూ నాగేశ్వరరావుకు నివాళులర్పించారు.

## ఉదయ్ కార్తీక్,యశ్వంత్ లను ఆశీర్వదించిన బాణోత్ మదన్‌లాల్



**వైరా, కెరటం న్యూస్**

మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డ్ లో గుడిమెట్ల పుల్లరావు(రవి) రాజేశ్వరి దంపతులు కుమారుడు ఉదయ కార్తీక్ యశ్వంత్ ల పంచ కట్టు వేడుకలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ చిన్నారులైన ఉదయ కార్తీక్ యశ్వంతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, కొత్త వెంకటేశ్వరావు, మాదినేని దుర్గాప్రసాద్ ,దోంతేబొయన గోపి యాదవ్ ,విలా సాగరం నరేష్, పసుపులేటి సురేష్ ,కారుకొండ బోస్ ,ప్రవిన్, మడుపల్లి కృష్ణ నల్లగొండ నాని తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**నన్నక కోటయ్య, కెరటం న్యూస్ చింతకాని**

మండలంలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన బండి వెంకట రాములు కు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరి అయిన రూ 18000 చెక్కును సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు శాఖ కార్యదర్శి జిల్లెపల్లి పెద్ద పుల్లయ్య పగడాల బాబురావు గోదా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయి పరిశీలన

**సత్తుపల్లి, కెరటం న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ నిధులతో కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో చేపట్టనున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి మంజూరైన 10 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాల ప్రతిపాదనలను గురువారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యతో కలిసి పరిశీలించారు. కల్లూరు మండల కేంద్రంలో వెజ్ అండ్ నాన్%--%వెజ్ మార్కెట్ ఏర్పాటు, పార్క్, ఓపెన్ జిమ్, సి.సి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, డ్రైనేజి, గ్రంథాలయం ఏర్పాటు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని శాసనసభ్యులు కలెక్టర్‌కు వివరించారు. అట్టి పనులకు సంబంధించిన



ప్రతిపాదనలను వెంటనే సిద్దం చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కల్లూరులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి సత్తుపల్లి శాసనసభ్యులు సమస్యను వివరించగా ప్రస్తుతం ఉన్న విగ్రాహాన్ని తీయించి కల్లూరు ప్రధాన సెంటర్‌లో డా?బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని త్వరిత గతిన ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డి.సి.ఎమ్.ఎస్. చైర్మన్



రాయల శేషగిరిరావు, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రమౌళీశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి రవికుమార్, తహసీల్దార్ ప్రసాద్, ఎమ్.పి.పి. రఘు, జడ్.పి.టి.సి. అజయ్‌కుమార్, సర్పంచ్ లక్కినేని నీరజ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : సర్పంచ్ సుజాత





**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని చెరువుమాదారం సర్పంచ్ ఈఊరి సుజాత అన్నారు. మండలంలోని చెరువుమాదారం గ్రామంలో అంకమ్మ జాతర సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల పోటీలను గ్రామ సర్పంచ్ సుజాత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో జరిగే జాతరకు క్రీడా పోటీలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. క్రీడలు క్రీడాకారులు, ప్రజల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయన్నారు. చెరువుమాదారం గ్రామం కళా సాంస్కృతిక కార్యక్రమాలకు క్రీడలకు పుట్టినిల్లు అన్నారు. ఇక్కడ నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారులను, కళాకారులను తీర్చిదిద్దిన ఘనత తమ గ్రామానికి దక్కిందన్నారు. ఆ స్ఫూర్తితోనే అంకమ్మ జాతర సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడా పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మూడు రోజులపాటు జరిగే ఎద్దుల బల ప్రదర్శన, కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కనమర్లపూడి పుష్ప లత, సొసైటీ చైర్మన్ పగిడిపత్తి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ఆకుల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఈఊరి శ్రీనివాసరెడ్డి, కనుమర్లపూడి రాము, చంద్రయ్య, ఆకుల మల్లేశం, తిరుమలరెడ్డి, చీరల భాస్కరరావు, ధనలక్ష్మి, ఎం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజ నిర్మాతలుగా బాధ్యతతో మెలగాలి

**: ఎస్ ఐ రవికుమార్**





**కెరటం న్యూస్ మార్చి 9 దుమ్ముగూడెం :**

నేటి సమాజంలో ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు సమాజ నిర్మాతల గా జీవితం పట్ల బాధ్యతతో మెలగాలని దుమ్ముగూడెం ఎస్ ఐ రవికుమార్ అన్నారు దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు మరియు క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎల్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు విద్యార్థులు చదువులలో రాణించి వారి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరారు ప్రిన్సిపల్ ఎల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో ఇంటర్ పరీక్షలు జరగనున్న దృశ్య విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని వీడి ప్రశాంత వాతావరణన్ని ఏర్పరచుకొని సజావుగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు విద్యార్థుల తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎల్ వెంకటేశ్వర్లు ని సాలువాకప్పి పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు పెన్ను అందజేశారు ఈ కార్యక్రమానికి కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్తూరి సీతారామారావు షేక్ హుస్సేన్ అహ్మద్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# ముసలిమడుగు అంగన్వాడి, గిరిజన ఆదర్శ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రు





**కెరటం న్యూస్ మార్చి 9 దుమ్ముగూడెం :**

భద్రాచలం ఐటిడిఏ పిఓ గౌతమ్ పోట్రు గురువారం ముసలమడుగు గ్రామ అంగన్వాడీ పాఠశాలను ప్రభుత్వ గిరిజన ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా అంగన్వాడి పాఠశాలను పరిశీలించగా ఆ సమయంలో అంగన్వాడి టీచర్ పార్వతి పాఠశాలలో లేకపోవడంతో సరిగా నిర్వహించకుండా అనధికారికంగా ఆయా టీచర్ రాలేదని పెళ్లిళ్లకు వెళ్లేరని పిల్లలందరూ సమాధానం చెప్పడంతో వెంటనే స్పందించిన ఆయన దుమ్ముగూడెం సిడిపిఓ సలోమి కి షోకాజ్ నోటీస్ జారీచేసి దానికి సమాధానం వీలైనంత తొందరగా తనకు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఐ సి డి ఎస్ పి డి ని ఆదేశించారు దీనికి ముందు ముసలమడుగు ప్రభుత్వ గిరిజన ఆదర్శ పాఠశాలను సందర్శించి. విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడిన ఆయన కొద్దిసేపు పాఠ్యపుస్తకాలలో పలు విషయాలపై పర్సనల్ రూపంలో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు జిప్స పజిల్స్ ను విద్యార్థులతో ప్రత్యక్షంగా చేయించి గణితానికి సంబంధించిన అంశాలపై విద్యార్థులు ఏ మేరకు అవగాహన పెంచుకున్నారో అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రాజెక్ట్ అధికారి గారి సూచనల మేరకు ఏ సి ఎం ఓ రమణయ్య ఆదర్శనగర్ మోడల్ జిపిఎస్ పాఠశాల ను గౌరారం ఆశ్రమ పాఠశాలను సందర్శించి నాలుగో తరగతి పిల్లలకు ఈ ఎం ఆర్ ఎస్ కోచింగ్ సంబంధించిన శిక్షణ ఇవ్వాలని అలాగే ఐదో తరగతి పిల్లలకు టీజీ సెట్ కోచింగ్ సంబంధించిన శిక్షణ ఇచ్చి వాళ్లు పరీక్షలు బాగా రాసే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలపడంతోపాటు గౌరారం ఆశ్రమం పాఠశాలలో పదో తరగతి పిల్లలకు పరీక్షలు దగ్గర పడుతున్న దృశ్య చదువుపై ప్రత్యేక దృష్టి సారించి పదవ తరగతిలో మొదటి ర్యాంకులు సాధించే విధంగా అందరూ బాగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో నరసింహారావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో

# ఖాళీ బిందెలతో నిరసన





**కెరటం న్యూస్ మార్చి 9 దుమ్ముగూడెం**

మండల పరిధి బుజ్జి గుప్ప గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు అందక ఆ గ్రామ ప్రజలు గత అనేక నెలలుగా ఇబ్బందులు పడుతుండడంతో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు )ఆధ్వర్యంలో గురువారం ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజాపంథా దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మిషన్ భగీరథ పథకం విఫలమైందని టిఆర్ఎస్ ప్రభుత్వం తాగునీరు కన్నా మద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు ఇప్పటికైనా ప్రజల గొంతులు తడిపేందుకు నీళ్లు అందించే మార్గం చూడాలని ప్రజలు గొంతు ఎండితే ప్రజలు దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాన్ని ఎండగడతారని హెచ్చరించారు కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు నిధులు నియామకాలు కరువైన అని వెంటనే అవన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొమరం రామలక్ష్మి కొరసా వీరభద్రం కొరసా వీరమ్మ సోయం కాంతారావు కొరసా నాగేశ్వరావు మడకం సమీరు సోడే రాజులు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ దారుల కొవ్వొత్తుల ప్రదర్శన

## కనీస పెన్షన్ ? 9000 లు ఇవ్వాలని డిమాండ్

**నేలకొండపల్లి,కెరటం న్యూస్**



పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని పెన్షుందారుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం రాత్రి స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. తొలుత స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ లో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ అధ్యక్షులు ఏటుకూరి రామారావు మాట్లాడుతూ పెన్షన్ దారుల సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. పెరిగిన నిత్యవసర ధరల నేపథ్యంలో ప్రస్తుతం ఇస్తున్న వెయ్యి రూపాయలతో జీవనం సాగించడం భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా కరువు భత్యం చెల్లించాలని, ఈఎస్ఐ, ఈజీహెచ్ఎస్, ఈహెచ్ఎస్ ద్వారా పెన్షన్దారులందరికీ వైద్య సౌకర్యాలు కల్పించాలని, 12 నెలల సగటు వేతనాన్ని పెన్షన్ గా లెక్కించాలని, కార్మికుని, ఉద్యోగిని సర్వీస్ మొత్తాన్ని పెన్షన్ సర్వీసుగా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న కాలంలో పెన్షన్దారులందరినీ ఐక్యం చేసి ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి వల్లంచెట్ల భాస్కరరావు, నాయకులు చీట్ల భాస్కర్ రెడ్డి, డి స్వామినాథం, ఎం నరసింహారావు, గోపయ్య, ఇంటూరి వెంకయ్య, పి భాస్కరరావు, బి రామనాథం, నాగేశ్వరరావు, ఎస్ కే భాష టి రామయ్య కే లక్ష్మయ్య హనుమంతరావు, కోటేశ్వరరావు, ఎస్.కె చాందిమియా, ఈ కోదండ రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.